ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.10.2023 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు మధ్యప్రదేశ్ జబల్ పూర్ ను సందర్శిస్తారు. ఈ సందర్భంగా 12 వేల 6 వందల కోట్ల రూపాయలకు పైగా వివిధ అబివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. ఉజ్వల యోజన పథకం లబ్దిదారులకు ఎల్పీజి సిలిండర్ పై 100 రూపాయల సబ్సిడిని ప్రభుత్వం పెంచిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు.
3. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.
4. చైనాలోని హాంగ్‌జౌ జరుగుతున్న ఆసియా క్రీడల్లో మన దేశం 17 స్వర్ణాలు , 31 రజతాలు, 32 కాంస్యాలతో సహా మొత్తం 80 పతకాల తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

## PM-MADHYA PRADESH

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు మధ్యప్రదేశ్ జబల్ పూర్ ను సందర్శిస్తారు. రోడ్డు, రైలు, గ్యాస్ పైప్ లైన్, గృహ నిర్మాణం, మంచినీటి రంగాల్లో 12 వేల 6 వందల కోట్ల రూపాయలకు పైగా వివిధ అబివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం కింద సుమారు 128 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఇళ్ల వల్ల వెయ్యికి పైగా కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా సురక్షితమైన త్రాగునీటిని అందించాలన్న ప్రధానమంత్రి దృష్టి కోణంలో మండ్ల, జబల్ పూర్, దిండోరి జిల్లాల్లో 2 వేల 300 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టనున్న జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. సియోనీ జిల్లాలో వెయ్యి కోట్ల

రూపాయలకు పైగా విలువైన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును మోదీ జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో చేపట్టిన ఈ ప్రాజెక్టుల వల్ల మధ్యప్రదేశ్ లోని సుమారు 1,575 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే 4 వేల 8 వందల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో రోడ్ల మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చేపట్టే బహుళార్ధ ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. వీటిలో జార్కెడా, బెరాసియా, దోల్ ఖేడి లను అనుసంధానించే రోడ్డు, బాలాఘాట్, గోండియా సెక్షన్ లోని నాలుగు లేన్ల రోడ్డు, రుదీ, దేశీ గామ్ అనుసంధానించే కాంద్వా బైపాస్ నాలుగు లేన్ల రోడ్డు – టెమాగావ్ నుంచి చిచోలి సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్డులతో సహా పలు ఇతర రోడ్లపై మైలిక సదుపాయాలను మెరుగుపరుస్తు చేపట్టే ప్రాజెక్టులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. దీంతో పాటు విజయ్ పూర్, ఔరయాన్, ఫూల్పూర్ పైపు లైన్ ప్రాజెక్టును ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. 352 కిలో మీటర్ల పొడవైన ఈ పైప్ లైన్ ను 1,750 కోట్ల రూపాయలకు ఖర్చుతో నిర్మించారు.

**NSD**

**CABINET-DECISION**

ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు ఎల్పీజి సిలిండర్ పై 100 రూపాయల సబ్సిడీని ప్రభుత్వం పెంచింది. సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈరోజు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతు... ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు - ప్రస్తుతం ఎల్పీజి సిలిండర్ పై ఉన్న 200 రూపాయల సబ్సిడీని 300 రూపాయలకు పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు.

**NSD**

**GOVT- TURMERIC BOARD**

జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. దేశంలో పసుపు, పసుపు ఉత్పత్తుల అభివృద్ధి, పెరుగుదలపై ఈ బోర్డు దృష్టి సారిస్తుంది. ఈ బోర్డు - సుగంధ ద్రవ్యాల బోర్డు , ఇతర ప్రభుత్వ సంస్థలతో మరింత సమన్వయాన్ని సాధిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి న్యూఢిల్లీలో మాట్లాడుతు... పసుపుపై అవగాహన, వినియోగం పెంచడంలో బోర్డు కీలక పాత్ర పోషిస్తుందని, ఎగుమతులు పెంచేందుకు ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్‌లను అభివృద్ధి చేస్తుందన్నారు.

**NSD**

**NOBLE-CHEMISTRY**

నోబెల్ అవార్డుల ప్రకటనలో భాగంగా కెమిస్ట్రీలో - ముగ్గురికి అవార్డు లభించింది. మౌంగి జి బావెండి, లూయిస్ ఇ బ్రస్ , అలెక్సీ ఐ ఎకిమోవ్ ల ను ఈ ప్రతిష్టాత్మక నోబెల్ అవార్డు వరించింది.

NSD

**PARSHOTTAM RUPALA - ANIMAL DAY**

జంతువులతో సున్నితంగా వ్యవహరించడం అవసరమని మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి ... జంతువులు , ప్రకృతి పట్ల ప్రేమను కలిగివుండడం మన దేశ సంస్కృతిలో భాగమని అన్నారు. మాన వ మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతైనా అవసరమని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

**PM-SIKKIM CM**

సిక్కింలోని కొన్ని ప్రాంతాల్లో హిమనదుల వల్ల సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా తలెత్తిన పరిస్థితిని గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన వారి భద్రత , క్షేమాన్ని కోరుకోవడంతో పాటు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని

ప్రధానమంత్రి ప్రేమ్ సింగ్ కు హామీ ఇచ్చారు.

**NSD**

**ECI:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధతను పూర్తి స్థాయిలో భారత ఎన్నికల సంఘం అంచనా వేయడం ప్రారంభించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల కమీషన్ బృందం - వివిధ రాజకీయ పార్టీలు ప్రస్తావించిన అంశాలు , సమస్యలను పరిశీలించింది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఆప్, సీపీఐఎం బీఎస్పీ, ఎంఐఎం తదితర పార్టీల ప్రతినిధులతో ఈసీ బృందం సమావేశమైంది. ఎన్నికల కమిషనర్లు అనుప్ చంద్ర పాండే , అరుణ్ గోయెల్‌తో పాటు ఈసీ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. రాజకీయ పార్టీలు క్లీన్ ఓటరు జాబితాలను ప్రస్తావిస్తూ... గత ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్, ఆప్, నేషనల్ పీపుల్స్ పార్టీ సహా ఆరు జాతీయ పార్టీలు, బీఆర్ఎస్, టీడీపీ, ఎంఐఎం సహా నాలుగు ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు ఈసీని కలిశారు. ఎన్నికల కమీషన్ అధికారులు 20కి పైగా ఎన్ ఫోర్స్ మెంట్ సంస్థలను కలుసుకున్నారు.

**NSD**

**ASIAN GAMES**

చైనాలోని హాంగ్‌జౌ జరుగుతున్న ఆసియా క్రీడల్లో మన దేశం 17 స్వర్ణాలు, 31 రజతాలు, 32 కాంస్యాలతో సహా మొత్తం 80 పతకాలతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆసియా క్రీడల్లో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 11వ రోజు ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చూపారు. పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం, కిషోర్ జెనా రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. మహిళల 800 మీటర్ల ఫైనల్లో హర్మిలన్ బెయిన్స్ రజతం సాధించింది. పురుషుల 5000 మీటర్ల ఫైనల్లో అవినాష్ సాబ్లే రజత పతకాన్ని కైవసం

చేసుకున్నాడు. మహిళల 4x400 మీటర్ల రిలే పోటీల్లో భారత్ రజతం సాధించింది. ఆర్చరీలో, కాంపౌండ్ మిక్స్ డ్ టీమ్ ఫైనల్‌లో భారత జోడి జ్యోతి సురేఖ వెన్నమ్ , ఓజాస్ డియోటాలే 159-158 స్కోరుతో దక్షిణ కొరియాను ఓడించి స్వర్ణం గెలుచుకున్నారు. మహిళల బాక్సింగ్ 75 కేజీల విభాగంలో లోవ్లినా బోర్గోహైన్ రజతం సాధించగా , మహిళల 57 కేజీల విభాగంలో పర్వీన్ హుడా కాంస్యం సాధించింది. స్క్వాష్‌లో అభయ్ సింగ్ , అనాహత్ సింగ్‌లతో కూడిన భారత జంట మలేషియా జోడీ చేతిలో ఓడి కాంస్య పతకం సాధించింది.

NSD

**PM-MADHYA PRADESH**

Prime Minister Narendra Modi will visit Jabalpur, Madhya Pradesh tomorrow afternoon where he will inaugurate, lay the foundation stone and dedicate to nation development projects worth more than 12,600 crore rupees, in sectors like in road, rail, gas pipeline, housing and clean drinking water. Prime Minister’s vision to provide housing for all will be strengthened as the Light House Project at Indore, Madhya Pradesh will be inaugurated. Built at a cost of about 128 crore rupees under Pradhan Mantri Awas Yojana - Urban, the project will benefit more than one thousand beneficiary families. It employs innovative technology Prefabricated Sandwich Panel System with Pre-engineered Steel Structural System to build quality homes with all basic facilities but in considerably reduced construction time.

In a step towards realising Prime Minister’s vision of providing safe and adequate drinking water through individual household tap connections, the foundation stone of multiple Jal Jeevan Mission projects in Mandla, Jabalpur and Dindori districts worth over 2350 crore rupees will be laid. Prime Minister will dedicate the Jal Jeevan Mission project in Seoni district worth over 100 crore rupees to the nation. These projects in four districts of the state will benefit about 1575 villages of Madhya Pradesh.

Prime Minister will also lay the foundation stone and dedicate to nation worth multiple projects more than 4800 crore rupees for improving the road infrastructure in Madhya Pradesh. Prime Minister will lay the foundation stone of projects including upgradation of road connecting Jharkheda- Berasia - Dholkhedi of NH 346, four laning of Balaghat - Gondia Section of NH 543, four Laning of Khandwa Bypass connecting Rudhi and

Deshgaon, four Laning of Temagaon to Chicholi section of NH 47, four laning of road connecting Boregaon to Shahpur and four laning of road connecting Shahpur to Muktainagar. Prime Minister will dedicate to nation the upgradation of the road connecting Khalghat to Sarwardewla of NH 347C.

Prime Minister will dedicate rail projects worth more than 1850 crore rupees to the nation. These include doubling the rail line connecting Katni - Vijaysota (102 Kilometres) and Marwasgram - Singrauli (78.5 Kilometres). Both these projects are part of the project for doubling the rail line connecting Katni - Singrauli Section. These projects will improve rail infrastructure in Madhya Pradesh benefiting the trade and tourism in the state.

Prime Minister will dedicate to nation Vijaipur - Auraiyan- Phulpur Pipeline Project. The 352 Kilometres long pipeline has been built at a cost of more than 1750 crore rupees. Prime Minister will also lay the foundation stone of Nagpur Jabalpur section (317 Kilometres) of Mumbai Nagpur Jharsuguda Pipeline Project. The project will be built at a cost of more than 1100 crore rupees. The gas pipeline projects will provide clean and affordable Natural Gas to industries and homes, and will be a step towards reducing emissions in the environment. Prime Minister will also dedicate a new bottling plant at Jabalpur which has been built at a cost of about 147 crore rupees.

**<><>ANUPAM/1248**

**CABINET-DECISION**

The Government has increased the LPG subsidy per cylinder by hundred rupees for the Ujjawala Yojana beneficiaries. Briefing the media in New Delhi today, Information and Broadcasting Minister Anurag Singh Thakur said that in a major decision, Union Cabinet approved an increase in LPG subsidy, raising it from the current 200 rupees per cylinder to 300 rupees per cylinder for the beneficiaries under Pradhan Mantri Ujjwala Yojana.

**<><><>**

**Diwkar/ph/Bhupendra/1553 HRS**

**GOVT- TURMERIC BOARD**

The Government today notified the constitution of the National Turmeric Board which will focus on the development and growth of turmeric and turmeric products in the country. The Board will provide leadership on turmeric-related matters, augment the efforts, and facilitate greater coordination with the Spices Board and other Government agencies in the development and growth of the turmeric sector. Briefing media in New Delhi, Union Culture and Tourism Minister G Kishan Reddy said, the Board will play an instrumental role in increasing awareness and consumption of turmeric and develop new markets globally to increase exports. He said it was a long pending demand of the farmers of Telangana.

<><><><> Diwkar/Bhupendra/1652 HRS

**NOBLE-CHEMISTRY**

The Nobel Prize in Chemistry for the year 2023 has been awarded to three scientists for their discovery and synthesis of quantum dots. The three scientists are French-American chemist Moungi G Bawendi, American Louis E Brus, and Russian-born Alexei Ekimov. Quantum dots are tiny nanoparticles whose properties are determined by their size. Their discovery has significantly contributed to the technology of QLED televisions and LED lamps, where these nanoparticles are instrumental in creating vibrant colours. The official website of the Nobel Prize said that these smallest components of nanotechnology now spread their light from televisions and LED lamps, and can also guide surgeons when they remove tumour tissue, among many other things. The three Nobel Laureates have successfully produced so tiny particles that their properties are determined by quantum phenomena.

**<><><>AKS/NET/1742 HRS**

**PARSHOTTAM RUPALA - ANIMAL DAY**

Fisheries, Animal Husbandry, and Dairying Minister Parshottam Rupala today highlighted the need for sensitivity with animals. Speaking on the occasion of World Animal Day in New Delhi, the Minister said affection for animals and nature has always been part of India’s culture. He added that the well-being of the environment is necessary for our survival.

**><>ADARSH/1735 HRS**

**PM-SIKKIM CM**

Prime Minister Narendra Modi today spoke to Chief Minister of Sikkim Prem Singh Tamang and took stock of the situation arising from the Glacial Lake Outburst Flood in parts of Sikkim. The Prime Minister has assured all possible support and prayed for the safety and well-being of those affected in the wake of this unfortunate natural calamity.

**<><><>Bhupendra/1705 HRS**

**ASIAN GAMES-1810HRS**

At the Hangzhou Asian Games in China, with a total of **80 medals**, including **17 gold, 31 silver**, and 32 bronze, India is currently in fourth place in the overall medal tally. This is India's best-ever performance at the Asian Games. Indian athletes are having a stellar day at the Asian Games on day 11. **In men's javelin throw, Neeraj Chopra bagged Gold and Kishore Jena secured silver medal.**

In women’s 800m final, Harmilan Bains bagged a silver. Avinash Sable bagged silver medal in the Men's 5000m Final. In women's 4x400m relay teams India bagged silver.

In Archery, the Indian duo of Jyoti Surekha Vennam and Ojas Deotale won gold in the Compound Mixed Team final, defeating South Korea by a score of 159-158.

In Boxing, Lovlina Borgohain won silver in the women's 75 kg event, while Parveen Hooda won bronze in the women's 57 kg event.

In Squash, the Indian mixed team of Abhay Singh and Anahat Singh won bronze after losing to the Malaysian duo. While Dipika Pallikal and Harinder Pal Singh reached the final of the mixed doubles event defeating Hong Kong in the semifinals. Saurav Ghoshal through to the Squash Men’s singles final, he beat Henry Leung of China.

**<><><> SHIVANI/ NET/1809 HRS**